విద్యుత్ చార్జీలను పెంచొద్దు

- బీఎల్ఎఫ్ నాయకుల డిమాండ్
- ఎస్ఈ రవీందర్‌కు వినతిపత్రం అందజేత



విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎల్టీయూ నాయకులు

నిజామాబాద్‌నాగారం: ప్రజలపై భారం మోపుతూ విద్యుత్ చార్జీలను పెంచవద్దని బీఎల్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు నగరంలోని విద్యుత్‌శాఖ ఎస్ఈ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాస్త్రీయమైన పరిపాలనతో ప్రజలపై అన్ని రకాల పన్నుల భారాలు మోపుతున్నాయన్నారు. ఏప్రిల్ నుంచి యూనిట్‌కి 30 పైసల చొప్పున ప్రతి నెల విద్యుత్ వినియోగదారులపై భారం వేయుటకు విద్యుత్ డిస్కమ్‌లకు ఈఆర్‌సీ అనుమతి ఇస్తుందన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. 2015 నుంచి డిస్కమ్‌లలో ఉన్న లోటు రూ' 16,110 కోట్ల రూపాయల భారం వేయుటకు ఇస్తున్న అనుమతులను వెనకకు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు మేత్రి రాజశేఖర్, డి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన లెఫ్ట్ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ జి.శ్రీమాన, జిల్లా నాయకులు ఆర్.నర్సింహులు, నగర నాయకులు కపిల్, అజీమ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

సమ్మె కాలపు జీతాలు చెల్లించండి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): వీఆర్ఏలకు 80 రోజుల సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షుడు బియ్య సాయినాథ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏ సంతోష్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు. నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు చెలిమెల రాములు, నాయకులు కర్రెన్న, గంగాధర్, లక్ష్మణ్,సాయిలు,నగేష్, గంగారాం పాల్గొన్నారు.

చలో అసెంబ్లీని విజయవంతం చేయండి



ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న చలో అసెంబ్లీని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. గణేష్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానాన్ని బర్తరఫ్ చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కొఠారి కమిషన్ ఆదేశాల పరంగా విద్యా వ్యవస్థ నిర్మాణం చేయాలన్నారు. నాయకులు, అషూర్, మహిపాల్, నవీన్, సలీం,రాజేష్, పవన్‌లో పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి



సుభాష్‌నగర్: మాధవనగర్ సమీపంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతిపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు ఎస్‌కే అషూర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అషూర్ మాట్లాడుతూ.. సిరికొండలోని మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత ఇటీవల దినేష్ అనే విద్యార్థిని తీవ్రంగా బాదడంతో ఆస్పత్రి పాలయ్యాడని ఆరోపించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై బాధ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. సిబ్బందిపై విచారణ చేపట్టాలన్నారు. దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నాయకులు మహిపాల్ పాల్గొన్నారు.

కళా తపస్వి విశ్వనాథ్‌కు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: కళా తపస్వి, పద్మశ్రీ,, దాదాసాహెబ్ పాల్కేఅవార్డు గ్రహీత, తెలుగు పరిశ్రమ దర్శకుడు విశ్వనాథ్ ఇటీవల మృతిచెందారు. దీంతో నగరంలోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘంలో శుక్రవారం సంఘ నాయకులు విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు కంజర్కర్ భూపతిరావు, కోశాధికారి కిరణ్ దేశముఖ్, పండరి, సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీఏసీఏ ఆధ్వర్యంలో

నిజామాబాద్ సిటీ: కళా తపస్వి కే విశ్వనాథ్ మృతిపై తెలంగాణ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవ్‌కుమార్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. విశ్వనాథ్ ఎందరికో గురువుగా, ఒక గొప్ప తరగని గనిగా నిలిచిపోయారని, ఆయనకు మరణం లేదన్నారు. అయన మృతి పట్ల టీఏసీఏ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



సిరికొండ: మండలంలోని పోత్నూర్, చిన్నవాల్గోట్ గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను శుక్రవారం నిర్వహించినట్లు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. సర్పంచ్‌లు మంజుల, రాజు, ఉపసర్పంచ్‌లు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, పశు వైద్య శాఖ సిబ్బంది ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- డీఆర్‌డీవో చందర్‌నాయక్
- పలు గ్రామాల్లో కంటివెలుగు శిబిరాల పరిశీలన



డీఆర్‌డీవో చందర్‌నాయక్‌కు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

డిచ్‌పల్లి: సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, సమర్థవంతంగా నిర్వహించాలని డీఆర్‌డీవో, డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి చందర్ నాయక్ సూచించారు. మండలంలోని దేవనగర్ క్యాంప్, సుద్దపల్లి గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. దేవనగర్ క్యాంప్‌లో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరంలో డీఆర్‌డీవో తన కళ్లను పరీక్షించుకున్నారు. అనంతరం కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్‌ను పరిశీలించారు. స్థానిక పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు – మన బడి పనులను పరిశీలించారు. సుద్దపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీవో కిషన్‌రావు, ఎంపీటీసీ సాయిలు, సర్పంచ్ ఖతిజా యూసుఫ్, ఉప సర్పంచ్ బుచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ధర్పల్లి మండల కేంద్రంలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఇంద్రానగర్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా కంటి వెలుగు ప్రోగ్రాం ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేష్ తనిఖీ చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలను సలహాలను తెలియజేశారు. కంటి వెలుగు పరీక్షల కేంద్రాలను ప్రజ లు వినియోగించుకోవాలన్నారు. డీహెచ్ఈ వెంకటేశ్వర్లు, ఆప్టోమెట్రిస్ట్ హరినాథ్ నెహ్రూ, సూపర్‌వైజర్లు రాజేందర్ నిర్మల, ఏఎన్ఎంలు ఉన్నారు.

బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

నిజామాబాద్‌అర్బన్: బదిలీఅలు పారదర్శకంగా నిర్వహించాలని బీసీటీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం పదోన్నతుల ప్రక్రియకు పరిశీలకురాలిగా విచ్చేసిన ఉషారాణిని ఆయన కలిసి వినతిపత్రం అందించారు. సంఘం నాయకులు శ్రీకాంత్, ధర్మేందర్ ఎస్‌టీ యూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బట్టు బద్రినాథ్, తపస్ జిల్లా అధ్యక్షుడు రమణ ఉన్నారు.

పన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి), సుద్దులం గ్రామాల్లో శుక్రవారం పన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో డీఎల్‌పీవో నాగరాజు పాల్గొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మార్చి నెలాఖరులోగా మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్ణయించిన లక్ష్యం మేరకు వందశాతం పన్నులు వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు, వ్యాపారులు పంచాయతీ సిబ్బందికి సహకరించి సకాలంలో పన్నులు చెల్లించి, అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సర్పంచ్‌లు పత్తి మమత ఆనంద్, సీహెచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీవో నిట్టుకిషన్‌రావు, పంచాయతీ కార్యదర్శులు రాజలింగం, రాధిక, వసంత్‌రావు, నవీన్, కిరణ్‌కుమార్, కరీం, కారోబార్‌లు భాస్కర్, ప్రవీణ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

తెయూకు రూ.500కోట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న బీవీఎం నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ యూనివర్సిటీకి రూ.500కోట్లు నిధులు కేటాయించాలని భారతీయ విద్యార్థి మోర్చా(బీవీఎం) రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్ డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్–టీచింగ్ పోస్టులను భర్తీ చెయాలని, బాలికలకు నూతన వసతి గృహం నిర్మించాలన్నారు. పీజీ విద్యార్థులకు రూ.3వేల చొప్పున ఫెలోషిప్ ఇవ్వాలన్నారు. ఇప్పటివరకూ జరిగిన యూనివర్సిటీ అభివృద్ధిపై వీసీ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సూరజ్, రవి, అర్బాజ్, మనోజ్, యశ్వంత్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలి



మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

నిజామాబాద్‌నాగారం: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు దరఖాస్తులతో మున్సిపల్ కార్యాలయానికి శుక్రవారం తరలివచ్చారు. అనంతరం ధర్నా నిర్వహించి, కమిషనర్ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రజల సొంతఇంటి కలను నెరవేరుస్తానని సీఎం ఇచ్చిన హామీ జిల్లాలో నీటిమీది మూటల తయారయ్యిందని ఎద్దేవా చేశారు. కట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రజలకు పంపిణీ చేయలేని స్థితిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అర్బన్ ఎమ్మెల్యే ఇళ్ల స్థలాల కోసం, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం నిధులను విడుదల చేయాలన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. నగర కన్వీనర్ మాల్యాల గోవర్దన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బెజగం సుజాత, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, అధ్యక్షుడు నరేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సల్వాల నరసయ్య, కృష్ణ ఆవాజ్ హైమద్, షేక్ అబ్దుల్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి కృషి



ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి, పరిరక్షణకు తోడ్పాటునందిస్తానని, క్రీడలను ప్రోత్సహిస్తానని నూతన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ పాలకమండలి సభ్యులు శుక్రవారం కలెక్టర్‌ను తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు. క్లబ్ ముఖ్య సలహాదారులు పోతంగల్ రాంకిషన్ రావు, సెక్రటరీ గడ్కోల్ సంజీవ్‌రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, జాయింట్ సెక్రటరీ రామరాజు, కోశాధికారి శంకర్, ప్రతినిధులు అంగిరేకుల సాయిలు, మేనేజర్ సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు. అలాగే కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాంకిషన్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, మహేందర్ ఉన్నారు.



నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ గాంధీ హనుమంతును శుక్రవారం జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు మాయవార్ రాజేశ్వర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కార్యావర్గాన్ని..

నియోజకవర్గ పద్మశాలి సంఘం..



ఇందల్వాయి/జక్రాన్‌పల్లి: ఇందల్వాయి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పద్మశాలి సంఘం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన తన్నీరు వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గన్నారం చెలివేరి దాసు, కోశాధికారిగా చింతల కిషన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి శేఖర్, ఉపాధ్యక్షుడిగా రాజ్‌కిషన్, సభ్యులుగా ముత్తెన్న, రమేష్, నరేష్ ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పూలగం హనుమాండ్లు, యాదగిరి జగదీ ష్, ఎంపీటీసీ చింతల దాసు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని ఏడు మండలాల పద్మశాలీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో–కన్వీనర్‌గా..



సుభాష్‌నగర్: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా ప్రసాద్‌ను మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇప్పకాయల కిషోర్ నియమించారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యానారాయణ ప్రసాద్‌కు నియామకపత్రం అందజేశారు.

సమాచారం..

రేపు 'జై విజ్ఞాన్ పుస్తకం' ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డా.కాసర్ల నరేశ్ రావు రచించిన 'జై విజ్ఞాన్ పుస్తకం' రేపు(ఆదివారం) హైదరాబాద్‌లో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆవిష్కరించనున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ముఖ్యఅతిథిగా పద్మభూషణ్ డా. కేవి వరప్రసాదరెడ్డి హాజరుకానున్నారు. బాల సాహిత్యాభిమానులు కార్యక్రమానికి తరలి రావాలని నరేష్ శుక్రవారం పిలుపునిచ్చారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,100	వెండి (కిలో)	71,300
22 క్యారెట్స్	54,482	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
జీర్నికాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	20	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	40	గోరు చిక్కుడు	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1–పఠాన్(హిందీ),1.25,4.20, 7.20 10.15

స్క్రీన్–2– రైటర్ పద్మభూష,1.40,4.45 ,7.30 వాల్తేరు వీరయ్య,10.25

స్క్రీన్–3– మెఖేల్–10.35,1.35,4.35, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1 –పఠాన్ – (హిందీ),12.45 3.30,6.15,10.00

స్క్రీన్–2 రైటర్ పద్మభూష,10.05 వాల్తేరు వీరయ్య,12.45,7.20 పఠాన్–(హిందీ),4.05 10.40

స్క్రీన్–3– మైఖేల్–12.45,7.00 రెబల్స్ ఆఫ్ తుపక్,4.00 రైటర్ పద్మభూష,10.15

స్క్రీన్–4– రైటప్ పద్మభూష,1.25,7.20 ప్రేమదేశం,4.05 సువర్ణ సుందరి ,10.00


దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	సువర్ణ సుందరి
విజయ్	మైఖేల్

మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామంలో మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. నేడు పుణ్యవచనం, వాస్తు నవగ్రహ పూజ, యజ్ఞం నిర్వహించనున్నారు. ఆదివారం మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాలు అందజేయనున్నారు. అలాగే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

నేటి నుంచి నృసింహుడి ఉత్సవాలు..



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామ శివారులోని నల్లగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. నేడు స్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. 5న స్వామివారికి అభిషేక పూజలు, కల్యాణోత్సవం, రథోత్సవం ఉంటుంది. 6న చక్ర తీర్థం నిర్వహణ. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు అన్నదానం ఏర్పాటు చేపట్టనున్నారు.

ఆధ్యాత్మికం

ఆలయ ప్రత్యేకత..

నల్లగుట్ట రాతి కొండల్లో 300ఏళ్ల క్రితం లక్ష్మీనర్సింహ స్వామి స్వయంభుగా వెలిశారు. ఓ బ్రాహ్మణోత్తముడికి కలలో స్వామివారు వచ్చి తాను దైవంగా వెలిశానని చెప్పాడని చరిత్ర చెబుతోంది. తొలుత వెలిసిన గుహల్లో ఆవును చిరుత చంపి పడేయడంతో స్వామివారు ఆ ప్రాంతం వదిలి పక్కనే మరో కొండ గుహల్లో నిలిచారని, స్వామివారు పక్క కొండల్లోకి వెళ్లినట్లుగా రాళ్లపై పాదముద్రలు దర్శనమిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే నల్లగుట్ట రాళ్ల మధ్య కోనేరు నిర్మించి ఉంది. కోనేట్లో నీళ్లు ఎప్పుడు ఉంటాయి. ఈ కోనేటి నీరు తియ్యగా ఉంటాయి. అందుకే భక్తులు నీటిని పవిత్రంగా కొలుస్తారు. జిల్లా కేంద్రం నుంచి 45 కి. మీ. ఆర్మూర్ పట్టణం నుంచి 26కి.మీ. భీంగల్ పట్టణం నుంచి 18కి.మీ, ధర్పల్లి మండలకేంద్రం నుంచి 7కి.మీ దూరంలో ఈ ఆలయం ఉంది.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



నిజామాబాద్ సిటీ: నగరంలోని పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం రాతితో తయారు చేసిన ధ్వజస్తంభాన్ని శ్రీ క్షేత్రం నాచారం గుట్ట శ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామి ప్రతిష్ఠించారు. అలాగే శ్రీ విజయ గణపతి, శ్రీ దత్తాత్రేయ, నవగ్రహా, సంతాన నాగేంద్రుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్ ఉమారాణి శ్రీనివాస్‌లు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రేపు సరస్వతి ఆలయ ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో గల శ్రీమహా జ్ఞాన సరస్వతి దేవాలయం ఉత్సవాలను ఈనెల 5న నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సిద్దం చేశారు. రేపు జాతర, సాయంత్రం అమ్మవారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ముగిసిన ప్రతిష్ఠాపనోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి సపరివార దేవతా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ముగిశాయి. అర్చకులు దేశ్‌పాండే ప్రదీప్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకల్లో సర్పంచ్ శక్కరికొండ కవితమోహన్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

టీటీయూ డైరీ ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ టీచర్స్(టీటీయూ) 2023 డైరీని శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పెంటజలంధర్, ప్రదాన కార్యదర్శి రాము, లచ్చిరాం, మాలకొండయ్య, గోవర్ధన్ రవిందర్, గంగప్రసాద్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా శుక్రవారం కలిశారు. అలాగే శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్: ఇటీవల కేరళలో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో నగరంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు వంశీకృష్ణ, వాజ్మయిలను శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ ప్రభావతి అభినందించారు.

సర్పంచ్ దంపతులకు సన్మానం



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ మాదరి లత–దేవరాజ్ దంపతులను శుక్రవారం స్వామిభాయ్ బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, షద్రక్, రాజా ఉన్నారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించండి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు తెయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్దినికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తెయూ పీడీఎస్‌యూ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. నూతన బాలికల వసతి గృహం నిర్మించాలని, స్పోర్ట్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కెటాయించాలని, హాస్టల్స్‌లో స్టడీ టేబుల్స్, కుర్చీలు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యక్షుడు శివసాయి, నాయకులు అక్షయ్, ఆకాష్, గంగోలి అశ్విత్, శేషు తదితరులు పాల్గొన్నారు.